క్లుప్తంగా

సీపీఐ మహాసభలు విజయవంతం చేయండి

బోథ్: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తనిషా గార్డెన్‌లో ఈనెల 11న నిర్వహించే సీపీఐ 26వ మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ కోరారు. శనివారం సీపీఐ కార్యాలయంలో మహాసభకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఎల్. నరేశ్, కార్తీక్, సంతోష్, ముఖరాం, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన తుల అరుణ్ కుమార్

బోథ్: ఏఐసీసీ విచార్ విభాగ్ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ శనివారం హైదరాబాద్‌లో పీసీసీ మాజీ ఇన్‌చార్జి మాణిక్ రావు ఠాక్రేతో కలిసి శనివారం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. పలు విషయాలపై చర్చించినట్లు ఆయన తెలిపారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం

బోథ్: సొనాల మండల కేంద్రంలోని రామాలయంలో హిందూ ధర్మ జాగరణ మండలి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ప్రతీ శనివారం నిర్వహించిన పారాయణం 86వ వారానికి చేరుకుంది. సాయంత్రం 7 గంటలకు భక్తులు, విద్యార్థులు, గ్రామస్తులు ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం పఠించారు. హనుమాన్ చాలీసా పారాయణం వల్ల భక్తిశ్రద్ధలు, ఏకాగ్రత, ఆధ్యాత్మికత, క్రమశిక్షణ, ధైర్యం, తేజస్సు గుణాలు పెంపొందుతాయని మండలి సభ్యులు పేర్కొన్నారు.

రైతుబీమా సద్వినియోగం చేసుకోవాలి

సాత్నాల: రైతుబీమా సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అశ్రఫ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన మార్గదర్శకాలు విడుదల చేసిందని, కొత్తగా పాస్ బుక్ పొందిన రైతులు ఈనెల 13 లోపు వ్యవసాయ విస్తరణ అధికారి కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. 1996 నుండి 2007 మధ్య జన్మించిన రైతులు మాత్రమే అర్హులు అని తెలిపారు. ఆధార్‌కార్డు వివరాలు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. పాస్‌బుక్ జిరాక్స్, నామిని ఆధార్, నామిని బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ సమర్పించాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఇచ్చోడ: మండలంలో ఆదివారం ఇచ్చోడ, నర్సాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండనున్నట్లు ఏఈ రాజు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేరడిగొండ: మండలంలోని ఆయా గ్రామాలకు ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ ఏఈ నాగేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 33కేవీ నేరడిగొండ ఫీడర్‌లోని చెట్ల కొమ్మలు, సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనులు చేపట్టనునండడంతో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు.

ఘనంగా సంతోషీమాత జన్మదిన వేడుకలు


ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

ఇచ్చోడ: మండల కేంద్రంలో శనివారం సంతోషిమాత ఆలయంలో సంతోషిమాత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు రెడ్డికాలనీ నుంచి అమ్మవారి పట్టువస్త్రాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించి, రాఖీ కట్టారు. ప్రతీ ఏటా రాఖీ పండుగ రోజు అమ్మవారి జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు అనురాజ్‌రెడ్డి తెలిపారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆదివాసీల అభ్యున్నతికి కృషి

నేరడిగొండ: ఆదివాసీల అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి చేస్తుందని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలో ఆదివాసీలు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కుమురం భీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు ఆదివాసీలకు చేర్చేవిధంగా కాంగ్రెస్ చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. అనంతరం ఆదివాసీలు ఆయనను శాలువాతో సత్కరించారు.

సెల్ఫీ విత్ రాఖీ

అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీకగా నిలుస్తున్న రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. శనివారం ఆప్యాయత, అనురాగాల మధ్య అన్నాదమ్ములకు రాఖీ కట్టారు. ఈ ఏడాది రాఖీ పండుగ గుర్తుగా పాఠకులు రాఖీతో సెల్ఫీ దిగి వాట్సాప్ ద్వారా 'సాక్షి'కి పంపించారు.


వెంకటేశ్, మహేశ్, సరిత, రజిత (తలమడుగు)


గాజుల సాయిఅన్విత్ గాజుల వన్షిక


కొప్పుల సాయికృష్ణ (ఆదిలాబాద్)


కుమ్మరి చైత్విక, క్రిషివ్ (బోథ్)


చందన, కుచులాపూర్ (తలమడుగు)


కోల అభిగ్యాన్ అండ్ కోల అనన్య (కైలాస్‌నగర్, ఆదిలాబాద్)


చెల్లె రమాదేవితో పవార్ బలరాం (ఆదిలాబాద్)


శీల, శ్వేత, శ్రీనివాస్‌నాయక్ (ఆదిలాబాద్)


జాదవ్ అమృత్‌లాల్, అనిల్ కుమార్, వచ్చేలా బైలో (నేరడిగొండ)


శబరిప్రియ,శబరీష్ (బోథ్)


కొప్పుల కార్తీక్, రావార్త్ మౌనిక (ఆదిలాబాద్)


హన్విశ్రీ (రిక్షాకాలనీ)


క్యాతం అనురాగ్‌రెడ్డి, సహజరెడ్డి (సాత్నాల)


తోట శ్రీయాన్షి, సహర్ష్ (ఆదిలాబాద్ శాంతినగర్)


ఖాడ్సే అతుల్, సీమాఖాడ్సే (బేల)


రితన్య, అద్విత్


తమ్ముడు మహన్‌తో అక్క రుషిక(శాంతినగర్)


అమ్మ నలుగురు అక్కాచెల్లెళ్లతో దానవత్ శ్రీనివాస్(ఆదిలాబాద్)


పవర్ ఆశీష్‌నాయక్, పవర్ జయశ్రీ (ఆదిలాబాద్)


చెన్మెన లక్ష్మణ్


అక్క భూలిజతో దానావత్ సురేశ్‌నాయక్ ఆదిలాబాద్)


పెందూర్ విజ్జేశ్వరి, నందేశ్వరి, ఈశ్వరి, దివ్య (రిమ్మ, సిరికొండ)


కనక గణేశ్ (ఇంద్రవెల్లి)


రాజేందర్‌రెడ్డి, వెంకటనర్సింహారెడ్డి (ఆదిలాబాద్)


దివ్య, సాయికిరణ్ (లింగి)


సుదీప్, సుదీక్ష, సుధాన్విత, సమన్విత


సాయికుమార్, (బోథ్)


కుంట కిరణ్‌కుమార్‌రెడ్డి (కుమారి, నేరడిగొండ)


సహజరెడ్డి, అనిరుద్‌రెడ్డి

యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

కైలాస్‌నగర్: యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఆ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రజాసేవభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సాయి చరణ్‌గౌడ్ యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. మాజీ ప్రధాన మంత్రులు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ యువతకు నాయకత్వం, సామాజిక సేవ దేశాభివృద్ధి లక్ష్యంగా 1960లో యువజన కాంగ్రెస్ ఆవిర్భావిందన్నారు. దేశాభివృద్ధిలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అర్బత్ ఖాన్, అసెంబ్లీ అధ్యక్షుడు నాహీద్, సామ రూపేష్ రెడ్డి, రాకేశ్, మద్దుస్ అహ్మద్, గౌతమ్ రెడ్డి, తాహిర్ ఖాన్, రవి, ఉదయ్, మోసిన్ పటేల్, ఫెరోస్, అయాజ్ పాల్గొన్నారు.


జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

ఘనంగా ఆదివాసీ దినోత్సవం


బజార్‌హత్నూర్: ఆదివాసీ దినోత్సవంలో పాల్గొన్న గిరిజనులు


ఆదిలాబాద్‌రూరల్: అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ సంఘాల నాయకులు గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి, ఆదివాసీ జెండా ఎగురవేశారు. జల్, జంగల్, జమీన్ నినాదంతో కుమురం భీం చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. భీం చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భీంపూర్ మండలంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్‌లో నిర్వహించిన ఆదివాసీ దినోత్సవంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొని మాట్లాడారు. ఆదివాసీ హక్కుల కోసం పోరాడుతామని ఆదివాసీ సంఘాల నాయకులు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. గిరిజనులు చేసిన సంప్రదాయ నృత్యం ఆకట్టుకుంది.


భీంపూర్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్


తాంసి: అంబుగాంలో..

ఘనంగా రక్షాబంధన్ వేడుకలు


ఆదిలాబాద్‌టౌన్: డైరెక్టర్‌కు రాఖీ కడుతున్న రిమ్స్ వైద్యులు

రక్షాబంధన్ వేడుకలను జిల్లా ప్రజలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి అన్నాతమ్ముళ్లకు రాఖీ కట్టారు. అనంతరం అన్నాదమ్ములు ఆడబిడ్డకు కట్నకానుకలు అందజేశారు. నేరడిగొండ మండల కేంద్రంలో ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ నివాసంలో సోదరీమణులు ఆయనకు రాఖీ కట్టారు. రిమ్స్ వైద్యులు, వైద్య సిబ్బంది రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌కు రాఖీలు కట్టారు. బోథ్ వేదం పాఠశాల విద్యార్థులు బస్టాండ్‌లో డ్రైవర్లకు, కండక్టర్‌లకు, ప్రయాణికులకు, సీఐ వెంకటేశ్వ రావు, పోలీసు సిబ్బందికి రాఖీలు కట్టారు. ఇంద్రవెల్లి మండలంలోని అందునాయక్‌తండాలో ఆర్మీ జవాన్ గోతి ప్రకాష్ విగ్రహానికి చెల్లెలు గోతి వర్ష, గోతి నైనిత, గోతి రోష్నిలు రాఖీ కట్టారు. – సాక్షి, నెట్‌వర్క్


జోగు రామన్నకు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీలు


బోథ్: ఆర్టీసీ బస్సు డ్రైవర్‌కు రాఖీ కడుతున్న విద్యార్థిని



ఇంద్రవెల్లి: ఆర్మీ జవాన్ విగ్రహానికి రాఖీలు కట్టుతున్న చెల్లెలు


నార్నూర్: రాథోడ్ జనార్దన్‌కు రాఖీ కడుతున్న సోదరీమణులు

జైనథ్: రాఖీ కడుతున్న అక్క చెల్లెలు

ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

బేల: దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు ఇంద్రశేఖర్ అన్నా రు. శనివారం మండల కేంద్రంలోని శ్రీరామాలయం కమ్యూనిటీ హాల్‌లో హర్ ఘర్ తిరంగా కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ అన్ని గ్రామాల్లోని ప్రతీబూత్ పరిధిలో ఇంటింటా జాతీయ జెండా ఎగురువేసేలా నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు ఠాక్రే మురళీధర్, బోనిగిరివార్ గణేష్, దత్తా నిక్కమ్, ఠాక్రే సందీప్, కొడే ప్రదీప్, నవీన్, రాము, మాజీ సర్పంచ్‌లు వాడయి వివేక్, రాకేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇంద్రశేఖర్